ప్రజా పక్షం.. ప్రజా గొంతు..
జయ జయహే సూర్యోదయం
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
ఆదివారం 7 డిసెంబర్ 2025

## ప్రజలకు అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కృష్ణనాయక్

నల్గొండ జిల్లా నూతనకల్ సూర్యోదయం



ఈ నెల 11 న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణ నాయక్ ఓట్లర్లను కోరారు శనివారం ఇంటింటి ప్రచారంలో తనను ఆశీర్వదించాలని గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి కృష్ణ నాయక్ కోరారు. సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి కృష్ణ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలందరికీ నిరంతరం సేవ చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి. ఎవరికి ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా మా కుటుంబంలా కాపాడుకుంటనాని బక్కహేమ్లాతండా గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు. మహిళలు తనకు సీరియల్ నెంబర్ ఒకటి ఉంగరం గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## యువత అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడాలి

**మహానుభావుడి పుణ్య ఫలాలు అనుభవిస్తున్నాం**

**అంబేద్కర్ కమిటీ పట్టణ అధ్యక్షులు మీసాల శరత్ బాబు**




హుజూర్ నగర్ సూర్యోదయం న్యూస్

నేటి యువత అంబేద్కర్ ఆసియా సాధన కోసం పాటుపడాలని అంబేద్కర్ పట్టణ కమిటీ అధ్యక్షులు మీసాల శరత్ బాబు అన్నారు శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన వివరానికి పూలమాలు వేసి నలుగురు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ సలహాలు ద్వారానే నేడు ఫలాలు అందుకుంటున్నామని యువత ఆయన ఆశా సాధన కోసం ముందడుగు వేసి లక్ష్యసాధన కోసం పాటుపడాలన్నారు ఈ సందర్భంగా పలువురు పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గ విశాఖ చింతియాల నాగయ్య మేళ్లచెరువు ముక్కంటి మంద నాగరాజు మంద వెంకటేశ్వర్లు పున్నయ్య గొట్టేముక్కల రాములు చిన్న లచ్చు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## మూడు రోజుల పాటు శవంతోనే! ఆందోళనకర పరిస్థితుల్లో కుటుంబం

**పోలీసుల ముందడుగు**

**ఆశ్రయం, ఆదరణ కల్పించి నిలిచిన జీడిమెట్ల పోలీస్ అధికారులు**

జీడిమెట్ల,డిసెంబర్ 06:(సూర్యోదయం ):



జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన చాలా మందిని కలిచివేసింది. స్వామి దాసనే (76) మరణించాక, దారిద్ర్యం, ఆత్మగౌరవం కారణంగా కుటుంబ సభ్యులు మూడు రోజులపాటు మృతదేహంతోనే ఇంట్లో ఉండిపోయారు.పక్కింటివారి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని గుర్తించిన పోలీసులు వెంటనే ఎన్‌జీఓ సహాయంతో వారిని బైబిల్ హౌస్ ప్రాంతంలోని హెూమ్ ఫర్ డిసబుల్డ్ కు తరలించారు.“పోలీసుల పని కేసులు నమోదు చేయడం మాత్రమే కాదు%% అవసరమైతే అందుకు మించి సేవ చేస్తాం” అని అధికారులు పేర్కొన్నారు.పోలీసుల ఈ స్పందన స్థానికుల ప్రశంసలు అందుకుంది.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

**– “రాజ్యాంగ సంరక్షణ ప్రతి భారత పౌరుడి బాధ్యత” డా. బుధాల అమర్ బాబు**

**– ఎస్సీ, బీసీ, మైనార్టీలకు న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం” కోలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 06:(సూర్యోదయం ):

అదర్శ్ నగర్ ఆడిటోరియంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేషనల్ దళిత సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు ఘనంగా జరిగింది. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బుధాల అమర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రాజ్యాంగ పరిరక్షణ మనందరి సమష్టి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ“భారత స్వాతంత్ర్యం తర్వాత పటిష్ఠమైన రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనే మనమందరి లక్ష్యం కావాలి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులపై దాడులు పెంచుతుంది. రాజ్యాంగాన్ని మార్చి మను వాదాన్ని ప్రవేశపెట్టాలని ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తోంది” అని ఆరోపించారు. అలాగే ఆయన మాట్లాడుతూ“గత ప్రభుత్వాలు దళితులను పట్టించుకోలేదు. సమాన హక్కుల కోసం ఎస్సీల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో సామాజిక న్యాయం సాధ్యమవుతోంది. రాజ్యాంగం ప్రకారం పేదవాడికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ,



మైనార్టీలకు న్యాయం జరిగేది కాంగ్రెస్ ద్వారానే” అని అన్నారు. కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డా. బుధాల అమర్ బాబు, జాతీయ ఉపాధ్యక్షులు బాబురావు, రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు మూడీ ఐలయ్య గౌడ్, అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షుడు జమ్స్, దళితసేన ప్రధాన కార్యదర్శి వై. బాలరాజు, రాష్ట్రీయ దళిత సేన మహిళా జాతీయ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ, యువజన విభాగం అధ్యక్షుడు ఆనంద్ బాబు, 126 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే. గణేష్, 127 డివిజన్ అధ్యక్షుడు బి. శివకుమార్, మాధవి రాణి, దళిత నాయకులు హనుమకొండ ప్రేమ్ కుమార్, విజయ భాస్కర్ రావు, సిద్ధన్న, బూరుగుర్ రవి తదితరులు పాల్గొన్నారు. కళాకారుడు శంకర్ బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# గ్రామ అభివృద్ధే మా ధ్యేయం: మచ్కురి స్వరూప సంగమేష్

**సర్పంచ్ అభ్యర్థిగా మచ్కురి స్వరూప, సంగమేష్ నామినేషన్ దాఖలు**

**“గ్రామ అభివృద్ధే మా లక్ష్యం అవినీతిని బయటపెడతాం” అభ్యర్థి**

హన్మంత్‌రావుపేట్,డిసెంబర్ 06 (సూర్యోదయం ):

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం హన్మంత్‌రావుపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింతగా పెరిగింది. శుక్రవారం కాంగ్రెస్ తరఫున సర్పంచ్ అభ్యర్థులుగా మచ్కురి స్వరూప, సంగమేష్‌లు ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మచ్కురి స్వరూప, సంగమేష్ మాట్లాడుతూ “గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి వచ్చాం. ప్రస్తుతం గ్రామంలో పలు సమస్యలు



ఉన్నాయి. డ్రైనేజీ సదుపాయం, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కీలక అంశాలను ప్రాముఖ్యంగా తీసుకుని గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం” అని తెలిపారు. అలాగే “గత పాలకులు గ్రామాన్ని దోచుకున్నారు. వారి అవినీతి, అక్రమాలను బయటకు తీసుకువస్తాం. నేను యువ నాయకురాలిని, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. నాకు ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని ముందుకు నడిపేందుకు కృషి చేస్తాను” అని స్వరూప అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నారాయణ, ఈడిగి మల్ల గౌడ్, ఖలీల్, రామా గౌడ్, మాటూరు సాయిలు, ఈగ విట్టల్, నాగభూషణం, సంగప్ప పటేల్, చందుపట్ల డాక్టర్ శ్రీనివాస్, లాలు విశ్వనాథ, గొల్ల సాయిలు, బి రాములు, బి సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు , యువత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వికాసాన్ని ప్రేరేపించే క్రీడా వార్షికోత్సవం

**క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి**

**మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ రెడ్డి**

హుజూర్ నగర్ సూర్యోదయం న్యూస్




పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో గత పది రోజులుగా క్రీడా వార్షికోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాపోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనేక మంది విద్యార్థులు పోటీలలో విజయం సాధించి బహుమతులు అందుకున్నారు.శనివారం జరిగిన ఈ ప్రధాన కార్యక్రమానికి పాఠశాల సీఈవో చంద్రశేఖర్ డీపీ , స్పెషల్ ఆఫీసర్ డీసీ ప్రకాష్ , ప్రిన్సిపల్ మురుగన్ పిల్లాయ్ హాజరై విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ క్రీడలు చదువుతో పాటు శారీరక దృఢత్వం మరియు మొత్తం వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ శ్రీ కే. శ్రీనివాస్ రెడ్డి , టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ తన్నీరు మల్లికార్జున్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ప్రాధాన్యత సంతరించుకొనిందన్నారు విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే తన్నీరు మల్లికార్జున్ విద్యతో పాటు క్రీడల్లో కూడా పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు ముఖ్య అతిథులు మరియు పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**పాత నేరస్తుల కు పలు సూచనలు**

**సిఐ చరమందరాజు**

హుజూర్ నగర్ సూర్యోదయం న్యూస్



సత్ప్రవర్తన కోసం బైండ్–ఓవర్ గురిచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన దగ్గరి నుండి గ్రామ పంచాయితీ ఎన్నికలు సజావుగా జరగాలని గతంలో నేరాలకు పాల్పడి కేసులు అయిన వారిని, బెల్ట్ షాప్ లు నడిపే వారిని, ఎన్నికలలో సమస్యలను సృష్టించే వారిని, శాంతి భద్రతలకు విఘాతము కలిగించేవారిని మరియు ఎన్నికలు సజావుగా నడవకుండా అడ్డుకునే వారిని హుజూర్నగర్ సర్కల్ లో ఐదు పోలీసు స్టేషన్ పరిదీలలో ఇప్పటి వరకు అనీ వర్గాల వారిని మొత్తం 226 మందిని సంబందిత మండల తాసిల్దార్ ముందు బైండ్–ఓవర్ చెయ్యనైది, ఇట్టి బైండ్–ఓవర్ లలో భాగంగా శనివారం కూడా హుజూర్ నగర్ మండల పరిధిలో గల శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ముగ్గురిని, గోపాలాపురం కి చెందిన ముగ్గరిని మఠ్రిగూడెంకి చెందిన మరో వ్యక్తిని అందరినీ మండల తాసిల్దార్ వద్ద హాజరుపర్చి 2 లక్షలకు గాను హుజూర్ నగర్ ఎస్సై బి.మోహన్ బాబు బైండ్–ఓవర్ చేయనైనది, కావున హుజూర్ నగర్ సర్కల్ పరిధిలో ఐదు పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలు ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించగలరాని హుజూర్ నగర్ సీఐ జి.చరమంద రాజు కోరారు




